జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

సోమవారం, ఏప్రిల్ 01 2024 పేజీలు : 4

## సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలి



**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి**

**రాజన్న సిరిసిల్ల, మార్చి 31, (ప్రజాజ్యోతి):** సి–విజిల్ యాప్ ద్వారా ప్రజలు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి – విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు. సి–విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదు లపై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు

మిగతా 2లో..

## పట్టణంలోని సీసీ రోడ్లపై ప్రయాణం నరకమే



**మెట్ పల్లి పట్టణంలో నరకాన్ని తలపిస్తున్న సిసి రోడ్ల దుస్థితి...**

**రోడ్ల దుస్థితి పై చోద్యం చూస్తున్న అధికారులు నాయకులు..**

**కొత్త ప్రభుత్వమైన సీసీ రోడ్ల దుస్థితిని బాగు చేయాలని ప్రజల విజ్ఞప్తి**

**మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 31 ( ప్రజా జ్యోతి) :** అంగట్లో అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అన్న చందంగా మెట్ పల్లి పట్టణంలోని సీసీ రోడ్ల పరిస్థితి దయనీయంగా తయారైంది.. పట్టణంలో ఏ సిసి రోడ్లను చూసుకున్నా గుంతల మయంగా మారి బాటసారులను, వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రోడ్లన్నీ గుంతల మయం కావడం రోడ్లను చూసిన అధికారులు, నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై మెట్ పల్లి పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ పనులను చేపట్టి సీసీ రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఆయా వార్డుల ప్రజలు కోరుతున్నారు..

**మెట్ పల్లి పట్టణంలో నరకాన్ని తలపిస్తున్న సీసీ రోడ్ల దుస్థితి....**

మెట్ పల్లి పట్టణంలో సిసి రోడ్ల దుస్థితి నరకాన్ని తలపిస్తుందని పలువురు పేర్కొంటున్నారు. ఈ రోడ్లపై వాహనదారులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు నడుస్తున్నప్పుడు గుంతలో పడి గాయాల పాలవుతున్నట్లు గాయాల పాలైన వారు పేర్కొన్నారు. ఆయా వార్డుల్లో ఎక్కువగా గుంతలు ఉండడంతో వాహనాలు చెడిపోతున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రోడ్ల పైన దృష్టి సారించాలన్నారు.

**రోడ్ల దుస్థితి పై చోద్యం చూస్తున్న అధికారులు నాయకులు.**

పట్టణంలో రోడ్ల దుస్థితిని అధికారులు నాయకులు చూసి

మిగతా 2లో..





## ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**రుద్రంగి మార్చ్ 31 ప్రజా జ్యోతి:** ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో మజీద్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు..ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు




## పెద్దపల్లిలో బిజెపి గెలుపు ఖాయం



- మూడవసారి ప్రధానిగా మోదీ ప్రమాణస్వీకారం చేసే ముహూర్థం ఖరారయ్యింది
- గత పాలకులు పెద్దపల్లి అభివృద్ధిని మరచింద్రు
- ఇక్కడ ప్రజలను మోసం చేసి వివేక్ కుటుంబం పదవులు అనుభవించండ్రు
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు నియోజక వర్గాల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదు
- ఆరు గ్యారెంటీల అమలులో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలం
- బిజెపి గెలిచిన వెంటనే రింగు రోడ్డు..
- బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్..

**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి31:** పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో బిజెపి గెలుపు ఖాయమైందని, దేశవ్యాప్తంగా బిజెపి గెలవబోతున్న 4 వందల స్థానాల్లో పెద్దపల్లి పేరు ఉండబోతుందని బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి

మిగతా 2లో..

## సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలి

మొదటిపేజీ తరువాయి..
తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జి.పి.ఎస్. ఆన్ లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా లోకేషన్ నమోదు అవుతుందని, సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫోటోలు, వీడియోలు సి – విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. ప్రజలు సి–విజిల్ యాప్ ను తమ ఫోన్ లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేసి తమ దృష్టికి తీసుకుని రావాలని, అదే విధంగా 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి–విజిల్ యాప్ ఫిర్యాదుల పై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్ లను గోప్యంగా ఉంచనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి ఈ ప్రకటనలో తెలిపారు.

## పట్టణంలోని సీసీ రోడ్లపై ప్రయాణం నరకమే



మొదటిపేజీ తరువాయి..
చూడనట్లు వ్యవహరించడంపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారుగా మూడు సంవత్సరాల కాలంగా రోడ్ల దుస్థితి ఇదేవిధంగా తయారయింది. ఈ రోడ్ల పైన నడవాలంటే ప్రయాణం చేయాలంటే భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు నాయకులు సిసి రోడ్ల దుస్థితిని అతి తొందరగా పనులు చేపట్టి ప్రజలకు అంతరాయం కలగకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు..కొత్త ప్రభుత్వమైన పట్టణంలోని సీసీ రోడ్ల దుస్థితిని బాగుపరిచి ప్రజలను ఆదుకోవాలని ప్రజల విజ్ఞప్తి....

గత ప్రభుత్వ వైఫల్యం కారణంగా సిసి రోడ్ల దుస్థితి దయనీయంగా మారిందని ఇప్పుడు ఏర్పడిన కొత్త ప్రభుత్వమైన సీసీ రోడ్ల దుస్థితి పై దృష్టి సారించి పలు వార్డుల్లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన తీర్చి ప్రజలకు న్యాయం చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, వాహనాలు చెడిపోకుండా చూడాలని కొత్త ప్రభుత్వాన్ని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు..

## మాలలపై విషప్రచారం మానుకోవాలి

**మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం**

గంభీరావుపేట మార్చి 31 (ప్రజా జ్యోతి): ప్రస్తుతం తెలంగాణలో ఒక మాల ఎంపీ కూడా లేదని గత పది సంవత్సరాల నుంచి కూడా పార్లమెంటులో తెలంగాణ నుంచి మాలల ప్రాతినిథ్యం లేదని ఇప్పుడు కాంగ్రెస్ రెండు సీట్లు ఇస్తే మాదిగ సంఘాలు విమర్శించడం తగదని మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అన్నారు. ఈ సందర్భంగా దోసల చంద్రం మాట్లాడుతూ. మాదిగ సంఘాలు గతం నుంచి ప్రస్తుతం వరకు తెలుగుదేశం టిఆర్ఎస్ బిజెపి లకు మద్దతు ఇచ్చి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని సీట్లు అడగడం విడ్డూరంగా ఉందన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు అన్ని రాజకీయ పార్టీలు మాదిగలగే ఎక్కువ సీట్లు ఇస్తూ వచ్చారని అయినా మాలలు ఏ రోజు విమర్శించలేదన్నారు కానీ ఏలాంటి జనాభా లెక్కలు లేకుండా ఆధారాలు లేకుండా మాదిగలు ఎక్కువ ఉన్నారని మాలలు తక్కువగా ఉన్నట్లు ప్రచారం చేయడం సరికాదన్నారు పెద్దపల్లి లో మాలలు ఉపకులాల జనాభా మాదిగల కంటే ఎక్కువగా ఉంటుందన్నారు అలాగే నాగర్ కర్నూల్ లో కూడా సమానంగా ఉంటారన్నారు అలాంటిది ఆ సీట్లు మాదిగలకు ఇవ్వమనడం సరికాదన్నారు. గత పదేళ్లుగా వార్డు మెంబర్లు మొదలుకొని ఎంపీటీసీలు జడ్పిటిసిలు సర్పంచులు కౌన్సిలర్లు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ కార్పొరేషన్ చైర్మన్ ల పదవుల్లో అన్ని రకాలుగా లబ్ది పొందిన విషయం వాస్తవం కాద అని ప్రశ్నించారు.

# పెద్దపల్లిలో బిజెపి గెలుపు ఖాయం

మొదటిపేజీ తరువాయి..
జిల్లాలో ప్రచారం చేపట్టారు. అనంతరం అమరచంద్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సన్నాహక సమావేశంలో గోమాస పాల్గొని మాట్లాడారు, మూడవ సారి ప్రధానిగా మోదీ ప్రమాణస్వీకారం చేసే ముహూర్తం ఖరారయ్యిందన్నారు. పెద్దపల్లిని పాలించిన గత పాలకులు అర చేతిలో వైకుంఠం చూపించి అభివృద్దిని మరిచిపోయారని, ఇక్కడి ప్రజలను మోసం చేసి వివేక్ కుటుంబం పదవులు అనుభవించిందన్నారు. రూ.వందలకోట్ల సంపదను దోచుకుని, దోచుకున్న డబ్బులతో తమ వ్యాపార సామ్రాజ్యాలను విస్తరించు కున్నారన్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు నియోజకవర్గాల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని, ఆరు గ్యారెంటీల అమలు చేయించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని దుయ్యబట్టారు.

**చైనా, పాకిస్తానులను వణికించిన మోదీ..**
కాంగ్రెస్ పార్టీ పాలనలో భారతదేశాన్ని చైనా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, తదితర దేశాలు భయపెట్టేవని, వారి ఒత్తిళ్ళకు తలొగ్గి కాంగ్రెస్ అధిష్టానం పని చేసేదని మండిపడ్డారు. మోదీ ప్రధాని అయిన తరవాత శత్రుదేశాల భరతం పట్టడం జరిగిందని, ప్రస్తుతం చైనా, పాకిస్తాన్ దేశాలు మోదీ దెబ్బకు విలవిలలాడుతున్నాయని అన్నారు. మోదీ దార్శనికత వల్ల శత్రుదేశాలు మనవైపు కన్నెత్తి చూడటానికి గజగజ వణుకుతున్నాయని తెలిపారు. 5వందల యేళ్ళుగా వివాదంలో ఉన్న అయోధ్య రామమందిర నిర్మాణాన్ని పూర్తి చేసి దేశ కీర్తిని మోదీ విశ్వవ్యాప్తం చేయడం గర్వంగా ఉందన్నారు. మోదీ పరిపాలన దక్షతకు ఇది నిదర్శనమని అభిప్రాయం వ్యక్తం చేశారు. బిజెపి కార్యకర్తలు నిజమైన దేశభక్తులుగా అభివర్ణించిన ఆయన, తన చివరి శ్వాసవరకు దేశం కోసం, ధర్మం కోసం పని చేస్తానని స్పష్టం చేశారు.

**గెలిచిన వెంటనే రింగు రోడ్డు..**
పెద్దపల్లి పార్లమెంటులో బిజెపి గెలుపు ఖాయమైందని, గెలిచిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సమయాన్ని కేటాయిస్తానని శ్రీనివాస్ హామీ ఇచ్చారు. జిల్లాకేంద్రం చుట్టూ రింగు రోడ్డు నిర్మాణం, మైనింగ్ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు, కేంద్రీయ విశ్వవిద్యాలయం, ముస్లీముల ఖరస్తానుల అభివృద్ధికి రూ.20లక్షల ఎంపి నిధులు, సిఎస్ఆర్ నిధులతో విద్యాసంస్థల ఏర్పాటు, గోదావరి నీళ్ళను అదనపు పైపులైను ద్వారా పెద్దపల్లి రైతంగానికి సాగు నీరుగా అందించడానికి కృషి చేస్తానన్నారు.

**కాంగ్రెస్ అభ్యర్థి ఒక అముల్ బేబి..**
బిజెపిలో ఉన్నంతకాలం కెసిఆర్ కుటుంబాన్ని వారసత్వ రాజకీయాలుగా విమర్శలు చేసిన వివేక్ వెంకటస్వామి, తన కొడుక్కి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇప్పించడాన్ని ఎమంటారో తెలపాలని సవాలు విసిరారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించిన గడ్డం వంశీ కృష్ణ ఒక అముల్ బేబీ అని ఎద్దేవా చేశారు. తండ్రి చాటు రాజకీయలతో గెలవాలని చూస్తున్నారని మండిపడ్డారు. నిజాయతి గల పేదవాడికి, డబ్బు గల అవినీతిపరుడికి మద్య జరుగుతున్న ఎన్నికల యుద్ధమని పేర్కొన్నారు. తనకు అవకాశం ఇచ్చి ఎంపిగా గెలిపించాలని ఓటర్లను గోమాసే శ్రీనివాస్ కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, పార్లమెంటు కన్వీనరు వెంకటేషం గౌడ్, కో కన్వీనరు గుండబోయిన లక్ష్మన్, నాయకులు శిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, దాడి సంతోష్, తాత రవి, గంగిపెల్లి స్వామి, రాజం మహంత, చిలారపు సంపత్, మేకల శ్రీనివాస్, గుడ్ల సతీష్, వివిధ మండలాల అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గయ్యపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు

**●చిరుతల రామాయణం ఒక మహా దృశ్యరూపం**
**●ఏప్రిల్3 నుండి రామాయణం ప్రారంభం**



జమ్మికుంట,మార్చి31(ప్రజా జ్యోతి): జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో చిరుతల రామాయణం ఏప్రిల్ 3నుండి 7వరకు కళాకారులు ప్రదర్శించనున్నారని చిరుతాల రామాయణం భక్తులు తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో చిరుతల రామాయణం అతి ప్రాచీన కళారూపం.పల్లెల్లోని యువకులు,కళా అభిమానులు కలిసి ఒక గురువును నియమించుకుని చిరుతల రామాయణాన్ని నేర్చుకుంటారని అన్నారు.అలాంటి కళారూపాన్ని జమ్మికుంట మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామములో ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.రామాయణ కళాకారుడు,కరీంనగర్ జిల్లా సాంస్కృతిక సంస్థల సమైక్య జిల్లా ఉపాధ్యక్షుడు బోల్ల కొమురయ్య,శంకరపట్నం మండల అధ్యక్షుడు పడాల సత్య నారాయణ గురువుల చేత రామాయణ మహా కావ్యాన్ని జగ్గయ్యపల్లి కళాకారులు నేర్చుకున్నట్లు తెలిపారు.రామాయణంలో భాగంగా ఈ నెల పదమూడవ తారీఖున గరుడ(మందిరం) కార్యక్రమముతో ప్రారంభమై,ఆదివారం నాడు గ్రామ దేవతలైన పోషమ్మ ఇతర దేవతలకు బోనాలు సమర్పించారు.గ్రామంతోపాటు,రామాయణం వేసే కళాకారులను చల్లగా దీవించమని వేడుకొన్నారు.ఈ సందర్భంగా రామాయణ కళాకారులు ప్రదర్శించే చిరుతల రామాయణం చూపర్లను ఆకట్టుకుంది.గ్రామంలో బోనాల సందర్భంగా పండుగ వాతావరణం ఏర్పడింది.ఈ కార్యక్రమంలో చిరుతల రామాయణ కళాకారులు,వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ విద్యుత్ దారులకు హెచ్చరిక

**విద్యుత్ శాఖ ఏ ఈ వృషిక**

గంభీరావుపేట మార్చి 31 (ప్రజా జ్యోతి): మండలంలోని సెస్ సంస్థ అనుమతి లేకుండా విద్యుత్ వినియోగానికి పాల్పడినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. అని ఏ ఈ అన్నారు. ఏ ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మనేరు వాగు సమీపాన గల వ్యవసాయ విద్యుత్ అక్రమ కనెక్షన్ గుర్తించాము. అక్రమ కనెక్షన్ ల వలన ట్రాన్స్ఫార్మర్ ఫెయిల్యూర్ మరియు ఇతర విద్యుత్ వినియోగదారులకు లో వాల్టేజ్ ఇబంధులు కలుగుతున్నాయి. కావున మండలంలో ఎవరైనా ఉన్నట్లయితే డబ్బులు చెల్లించి నూతన కనెక్షన్ మంజూరు చేసుకుని విద్యుత్ వినియోగించుకోగలరు.సెస్ సంస్థ నిబంధనలు పాటించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. అన్నారు.

## ముమ్మరంగా బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాసే ప్రచారం



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి 31: పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ ఆదివారం పెద్దపల్లి పట్టణంలో డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నాయి బ్రాహ్మణ కులస్తులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారితో మమేకమై హెయిర్ కటింగ్ చేశారు. అదే విధంగా టీ షాప్ వాళ్లతో కలిసి ఆప్యాయతగా మాట్లాడుతూ అక్కడికి వచ్చిన వినియోగదారులకు చాయిని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ . ఇక్కడ నుండి మంత్రులుగా, ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా అధికారం పొందిన కాకా కుటుంబం పెద్దపల్లిని ఇసుమంత అభివృద్ధిని కూడా చేయలేదని ఆరోపించారు. ఇక్కడ ప్రజల ఓట్లతో అధికారం పొంది హైదరాబాదులో మకాం వేసి పెద్దపల్లి ప్రజలను పట్టించుకోలేదని దుయ్యపట్టారు. ఇక్కడి మాదిగ మాల ,నేతకాని మహర్ ల ఉపకులాల రిజర్వేషన్ స్థానాల్లో పోటీ చేసి అధికారం పొంది వారి స్వలాభాలు చూసుకుంటూ, స్థానిక మాదిగ, మాల ,నేతకాని సామాజిక వర్గాలకు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనీ కార్మికులకు, కర్షకులకు, రైతులకు ,ఉద్యోగస్తులకు అనేక రకాల సమస్యలు ఉన్నాయని, ప్రజలంతా తనకు కేటాయించిన కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే అన్ని సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

## తపాల శాఖ లో సంపత్ సేవలు పలువురికి ఆదర్శం



జమ్మికుంట, మార్చి31 (ప్రజా జ్యోతి): హుజురాబాద్ పట్టణంలోని ప్రధాన తపాల కార్యాలయంలో పోస్ట్ మేన్ గా విధులు నిర్వర్తిస్తున్న ముంజాల సంపత్ పదవి విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవి విరమణ చేసిన సంపత్– రమాదేవి దంపతులను బంధువులు, సహచర ఉద్యోగులు పూల మాలలు, శాల్వలతో ఘనంగా సన్మానించారు. హుజురాబాద్ హెడ్ పోస్ట్ మాస్టర్ ఊకంటి మహేందర్ మాట్లాడుతూ పోస్టల్ కార్యాలయంలో సంపత్ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు పెంపొందించుకున్నారని తెలిపారు. ప్రజలతో మమేకమై తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వహిస్తూ మంచి పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. సహచర ఉద్యోగులతో అన్న దమ్ముల్లా మెదిలేవారని గుర్తు చేశారు. పదవి విరమణ అనేది సహజమని, ప్రభుత్వ ఉద్యోగులు ఎదో ఒక రోజు పదవి విరమణ చేయక తప్పదన్నారు. వారి శేష జీవితం వందేళ్లు విరజిల్లాలని కోరారు. సహోద్యోగులు, బందువులు పాల్గొని ఆయనతో అనుబంధాన్ని నెమరేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు రవి కుమార్, జక్కు రజినికాంత్, పి అమర్నాథ్ రెడ్డి, ఎస్ వేణుగోపాల్, ఎమ్ శ్రీనివాస్, ప్రభాకర్, ఎ చంద్రమోహన్, హాలీష్, శివాజి, రాము, స్వామి, సతీష్, సత్యం, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ఉద్యోగులు పదవి విరమణ



వేములవాడ, మార్చి 31, (ప్రజాజ్యోతి): రాజన్న ఆలయ ఉద్యోగులు శ్రీ కొంటికర్ల రామయ్య శర్మ ఆస్థాన హార్మోనిస్టు, నిజామాబాద్ రాజేశ్వరి స్వీపర్ల పదవీ విరమణ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిననంతరం స్వామివారి నాగిరెడ్డి మండపంలో ఆలయ ఉద్యోగుల సమక్షంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేశారు.ఆలయ ఏఈఓ ప్రతాప్ నవీన్ ఉద్యోగులకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజేష్, పర్యవేక్షకులు సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బంది ఉన్నారు.



## పొన్నం ప్రభాకర్ ను కలిసిన సర్వాయి పాపన్న గీత కార్మికుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 31 ( ప్రజా జ్యోతి) : రాష్ట్ర ఆర్టీసీ రోడ్డు రవాణా శాఖ బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను హైదరాబాదులోని తన నివాసంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, ఆయన తనయుడు అనిల్ దీప్ గౌడ్ లు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరంగీత కార్మికుల సమస్యల గురించి, మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధి లోని సమస్యలను మంత్రిదృష్టికితీసుకెళ్లారు, మంత్రి ప్రభాకర్ సానుకూలంగా స్పందించి సమస్యలను తొందర్లోనే పరిష్కరి స్తామని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మోట్లపల్లిలో నూతన ఆలయాల్లో గ్రామస్తుల ప్రత్యేక పూజలు



కాల్వ శ్రీరాంపూర్ ,( ప్రజా జ్యోతి), మార్చి 30 :కాల్వ శ్రీరాంపూర్ మండలంలోనిమోట్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం ఆంజనేయ తదితర దేవాలయాల్లో శనివారం రోజున పురోహితుడు సతీష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు హోమం కుంకుమ పూజ తదితర కార్యక్రమాలు చేపట్టి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఎంపీటీసీ బోలమల్ల కౌసల్య శంకరయ్య మాజీ సర్పంచులు గోనే శ్యామ్ తుల మనోహర్ రావు ముద్దసాని రాజయ్యముద్దసాని రవి గాదర్ల వెంకట్రాజం ముద్దసాని సమ్మయ్య దోమటి భాస్కర్ గాదర్ల శ్రీనివాస్ సంగా ప్రభాకర్ రెడ్డిరూపు రెడ్డి మోహన్ రెడ్డి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పణ



జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి), మార్చి 31: పాలకుర్తి మండలం పూట్నూరు గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు డప్పు చప్పులతో బైండ్ల వాళ్ళ ఆటలతో గ్రామంలో .. మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని గ్రామంలో ఉన్న అన్ని పోచమ్మ తల్లులకు బోనాలను సమర్పించుకు న్నారు. ఈ కార్యక్రమంలో కొలిపాక గట్టయ్య పొన్నం స్వామి, సిద్ధరాజు చొప్పరి లచ్చయ్య, వేల్పుల పున్నం సాగర్ రాం బాబు, నరసయ్య పోశయ్య, ఓదేలు, సతీష్ తో పాటుగా గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మా పోరాటాలతోనే కార్మిక సమస్యలు పరిష్కారం

### సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు రాజారెడ్డి

గోదావరిఖని, మార్చి 31 (ప్రజా జ్యోతి)సింగరేణి కాంగ్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు తోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజిరెడ్డి అన్నారు. ఆదివారం గోదావరిఖనియూనియన్ ఆర్ జీవన్ జిడి కే 2అండ్ 2ఏ ఇంక్లైన్ పిట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం ఎన్నికల నుంచి అనేక పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. యాజమాన్యం సీబీఎస్ఈ స్కూళ్లు ప్రారంభించడానికి కార్యరూపంలో తీసుకురావడం కోసం ప్రయత్నాలకు కొనసాగుతున్నాయని,కారుణ్య నియామకాలలో యువ కార్మికుల సంఖ్య పెరుగుతుందని, వారి పిల్లల చదువుల



కోసం సింగరేణి స్కూల్స్ అన్నిటిని సీబీఎస్ఈ గా మార్చడం యాజమాన్యం సీబీఎస్ఈ సిలబస్ ప్రారం భించడానికి కార్మికుల అభిప్రాయాలను కోరడం అభి నందనీయమన్నారు. మంచినీటి సమస్య పరిష్కారం కోసం ఇప్పటికే గ్రావిటీ ఫిల్టర్ బెడ్ నిర్మాణం కోసం జీడీకే 1అండ్3 ఇంక్లైన్ దగ్గర ప్రారంభించినప్పటికి వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సింగరేణి హాస్పిటల్ మెరుగుపరచాలని స్పెషలిస్ట్ డాక్టర్లను రిక్రూమెంట్ చేయాలనే డిమాండ్ మేరకు డాక్టర్ల రిక్రూట్మెంట్ హాస్పటల్ సదుపాయాలు మెరుగు పరిచేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని తెలిపారు. కార్మికుల చిరకాల కోరిక సొంతిల్లు కార్మికులందరికీ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం యజమాన్యం కలిసి కసరత్తు ప్రారంభించాయని తెలుస్తుందని, తక్షణమే కార్మికుల సొంతిల్లు అమలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సొంత ఇల్లు అమలు అయ్యేంతవరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.బ్రాంచి ఉపాధ్యక్షులు ఆసరి మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అర్జి1 కార్యదర్శి మెండె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, అసరి మహేష్, ఏ శంకర్, వంగల శివరాం రెడ్డి, విజయ్ కుమార్, తిప్పారపు రాజు, బొంకురి సురేష్, యం సుభాష్ పాల్గొన్నారు.

# డిగ్రీ ఫైనల్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సంబరాలు





మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 31 ( ప్రజా జ్యోతి) :మెట్ పల్లి జ్ఞానోదయ డిగ్రీ హ్యాండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం డిగ్రీ కళాశాల ఫైనల్ విద్యార్థులకు వీడ్కోలు సంబరాలు ఘనంగా జరిపారు.ఈ వీడ్కోలు కార్యక్ర మంలో గతంలో ఈ కాలేజీలో చదివి ప్రభుత్వ ఉద్యోగం పొందిన విద్యార్థులకు విద్యార్థినులకు జ్ఞానోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చైర్మన్ ముఖ్య అతిథులు కాలేజీ యజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు ..ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలని ఇష్టపడి చదివితే కొద్దిగా కష్టమైన ప్రభుత్వ ప్రైవేటు అయిన ఉద్యోగాలు గ్యారెంటీగా వస్తాయని ఉన్నత శిఖరాలు చేరుకుంటారని తల్లిదండ్రుల కష్టానికి ఫలితాలు సాధిస్తారని అన్నారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు రవీంద్ర కరస్పాం డెంట్ రాజేశ్వర్ గౌడ్, సంకల్ప కాలేజ్ కరస్పాండెంట్ విజయేంద్ర, అహ్మద్ , కళాశాల చైర్మన్ మహాజన్ నర్సింలు, కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ డైరెక్టర్స్ దొంతుల శివకుమార్, ప్రిన్సిపాల్ కెవి సంతోష్ , కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపక బృందంతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కేకే మహేందర్ రెడ్డి

ముస్తాబాద్ మార్చి 31(ప్రజాజ్యోతి) : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో రెండు రోజుల క్రితం కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి ఎల్లాగౌడ్ కుమారుడి వివాహం జరుగగా నిన్నటి రోజు గూడెం గ్రామంలో వారి స్వగృహంలో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించిన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,ప్యాక్స్ వైస్ చైర్మన్ నిమ్మల రవి,మాజీ ఏఎంసీ చైర్మన్ అంజన్ రావు,ఉచ్చిడి బాల్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి!

### సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ. జిల్లా కార్యదర్శి కే రాజన్న

జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి), మార్చి 31: మోడీ ప్రభుత్వ ఫాసిస్టు విధానా లకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ. జిల్లా కార్యదర్శి కే రాజన్న పిలుపుని చ్చారు. ఆదివారం ప్రగతి శీల యువజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామం లోని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం భగత్ సింగ్ భవన్లో సదస్సు నిర్వహించారుఈ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ...బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో కార్మిక, రైతాంగ వ్యతిరేక చట్టాలను తీసుకొ చ్చిందని ఖనిజ సంపదను కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పజెప్పిందన్నారు. గో సంరక్షణ పేరుతో ముస్లింల పైన హంతక దాడులు చేస్తుందన్నారు. నోట్ల రద్దు పేరుతో కోట్లాది ప్రజలను నెలల తరబడి బ్యాంకుల దగ్గర క్యూలు కట్టించాడని, కరోనా కాలంలో 20 కోట్ల మందికి పైగా వలస కార్మికులతో చరిత్రలో ఎప్పుడూ జరగనంతటి వలస ప్రయాణాలు చేయించాడని దుయ్య పట్టారుప్రజలను అష్టకష్టాలకు గురి చేశాడనీ ,సి సి ఎ /ఎన్ ఆర్ సి ల పేరుతో ముస్లింలు తమ జీవితాలకు భద్రత లేదని భయపడేలా చేశాడ న్నారు, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా గొప్ప వెల్లువగా వచ్చిన ఢిల్లీ రైతు ఉద్యమాన్ని అణచి వేయాలని చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయని అన్నారు. ఈడి పేరుతో తనను వ్యతి రేకించే ప్రతిపక్షాల పైన అక్రమ కేసులు బనాయించాడని ఉఫా చట్టం కింద సాయిబాబా, వరవర రావు వంటి అనేక ప్రజాఉద్యమనా యకులను నిర్బంధం పాలు చేశాడని, తెలిపారు. రాజ్యాంగ వ్యవ స్థలను అన్నింటినీ తన కంట్రోలులో వుంచుకుని తనను వ్యతిరేకించే వారి పైకి ఉసి గొల్పుతున్నాడని దుయ్యబట్టారు. ఈ సారి కూడా బీజేపీ గెలిచి, అధికారంలోకి వస్తే ; దేశం అంధకార యుగంలోకి మరోసారి ప్రయాణం చేసే అవకాశం పూర్తిగా ఉందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బిజెపి పార్టీని ఓడించాలని పిలుపుని చ్చారు. ఈ సదస్సు పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు కాసిపేట ధర్మేందర్ అధ్యక్షత వహించగా పి వై ఎల్ రాష్ట్ర నాయకులు ఆరుముళ్ళ తిరుపతి, సిపిఐ (ఎం-ఎల్) న్యూడె మోక్రసీ జిల్లా నాయకులు ఐ కృష్ణ, ఈ నరేష్, చిలుక శంకర్, బి అశోక్, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కే జ్యోతి, పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి మల్లేష్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య, డివిజన్ నాయకులు పైడిపల్లి రమేష్, సమ్మెట తిరుపతి, బి ఆనంద్, తిర్రి బాలకృష్ణ, కోడిపుంజుల భూమేష్, కాదాస్ లింగమూర్తి, ఎం దుర్గయ్య, కుమార్. దూలం సతీష్, పెంద్యాల జనార్ధన్, నల్లతీగల రమేష్ . ఈ సభలో అరుణోదయ కళాకారులు బతుకుల రాజన్న సిహెచ్ అబేద్ నిగో, కాసర్ల మల్లేష్, బొడ్డుపెల్లి రామస్వామి, జనగామ రాజన్న తది తరులు పాల్గొని వారి పాటలతో సభను ఉత్తేజపరిచారు.

## ఎన్ఐఎన్ పరిశోధన సంస్థను సందర్శించిన కిమ్స్ న్యూట్రిషన్ విద్యార్థులు



కరీంనగర్, మార్చి 31, (ప్రజాజ్యోతి): కిమ్స్ డిగ్రీ, పీజీ కళాశాల న్యూట్రిషన్ విద్యార్థులు హైదరాబాద్ లోని దేశంలోనే అతిపెద్ద పరిశోధన సంస్థ ఐన నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్)ని సందర్శిం చారని కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ పెరియాల సాకేత్ రామారావు తెలిపారు. ఎన్ఐఎన్ పరిశోధన సంస్థలో విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాల నాణ్యత పరీక్షలు, పోషకాహార విలువలు, ఉన్నత విద్య అవకా శాల, ఉద్యోగ అవకాశాల గురించి అక్కడి అధికారుల ద్వారా తెలుసుకున్నారు. కిమ్స్ విద్య సంస్థల వైస్ చైర్మన్ పెరియాల సాకేత్ రామారావు మాట్లాడుతూ పరిశ్రమల సందర్శనలు, పరిశోధన సంస్థల సందర్శనలు ఫుడ్ సైన్స్, న్యూట్రిషన్, మైక్రోబయాలజీ, బోటనీ, జువాలజీ విద్యా ర్థులకు ప్రతి నెల నిర్వహిస్తున్నామని తెలుపుతూ పరిశో ధన సంస్థ సందర్శన విజయవంతం అయినందుకు విద్యార్థులను అభినందించారు. ఇలాంటి సందర్శనలు విద్యార్థులు వారి ఉద్యోగ గమ్యం చేరుకోవటంలో ఉప యోగపడతాయని కిమ్స్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బి అర్జున్ రావు తెలిపారు. ఈ సందర్శనలో విభాగాధి పతి ఎన్ మహేష్, అధ్యాపకులు మహేశ్వరి, ప్రణయ, దీపిక, అంజలి విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆదివారం కూడా విధుల్లో విద్యుత్ అధికారులు

**ఇయర్ ఎండింగ్ లెక్కల్లో తల మునకలైన విద్యుత్ సిబ్బంది**

మంథని, మార్చి 31 (ప్రజా జ్యోతి): ఆదివారం రోజు సెలవు దినమైన మంథని విద్యుత్ కార్యాలయంలోని సిబ్బంది విధులు నిర్వహిస్తుండడం గమనార్హం. కరెంట్ బిల్లు కట్టడానికి వచ్చే వారి సౌకర్యార్థం ఆదివారం కూడా ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు బిల్ కలెక్టర్ ఒకరు మాత్రమే విధులు నిర్వహిస్తారు. కానీ ఇయర్ ఎండింగ్ మార్చ్ 31 కావడంతో విద్యుత్ సిబ్బంది మొత్తం విధుల్లో తల మునకలు కావడం వారి విధి నిర్వహణ కు దర్పణం పడుతుంది. మంథనిలో ఏఈ, మల్లయ్య విద్యుత్ వినియోగ దారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

## కరెంట్ షాక్ తో మహిళ మృతి

**తప్పనిసరిగా ఎర్త్ కనెక్షన్ పెట్టుకోవాలి**
**విద్యుత్ అధికారుల సూచన**



మంథని, మార్చి 31( ప్రజా జ్యోతి ) : మంథని మండలం విలోచవరం గ్రామంలో ఆదివారం ఉదయం విద్యుత్ షాక్ తో బోగిరి లక్ష్మి (45) అనే మహిళ మృతి చెందారు. ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో కూలర్ పక్కకు జరుపుతుండగా ఈ షాక్ జరిగినట్టు తెలుస్తుంది. వేసవి కాలం కావడంతో కూలర్లు, ఏసీ కనెక్షన్లు ఉన్నవారు తప్పనిసరిగా ఎర్త్ కలెక్షన్ ఇచ్చుకోవాలని విద్యుత్ అధికారులు తెలిపారు.

## బైబిల్ బ్రతుకు బాటను నేర్పిస్తుంది

**ఈస్టర్ వేడుకల్లో పాస్టర్ పెంద్రు ప్రసన్న కుమార్**



మంథని రూరల్, మార్చి (ప్రజా జ్యోతి) :పరిశుద్ధ గ్రంథం బైబిల్ బ్రతుకు బాటను నేర్పిస్తుందని పాస్టర్ పెంద్రు ప్రసన్న కుమార్ అన్నారు ఆదివారం ఈస్టర్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని సీయోను ప్రార్థన మందిరంలో యేసు క్రీస్తు పునరుత్థానం గురించి వాఖ్యోపదేశం చేశారు. యేసుక్రీస్తును సిలువ వేసిన తరువాత మూడవ రోజు ఆదివారం సమాదిలో నుండి లేవడం చరిత్మక ఘట్టమన్నారు. పాపక్షమాపణ కోసమే యేసుక్రీస్తు సిలువ మరణం పొందాడని ఆయన పేర్కొన్నారు. యేసు అంటేనే ప్రేమ అని, ప్రేమ అంటే యేసు అని ఆయనను కొనియాడారు. సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు యేసుక్రీస్తు అనుసరించిన నిన్ను వలే నీ పొరుగువాన్ని ప్రేమించు అనే బోదనలు మానవులందరూ అనుసరించదగిన వన్నారు. యేసు క్రీస్తును సిలువకు వేసిన బటులను సైతం ఆయన క్షమించాడని అలాంటి త్యాగమూర్తిని స్మరించుకోవడం శ్రేయస్కరమన్నారు. ప్రతీ రోజు బైబిలు చదవడం ద్వారా సమాజంలో మనం ఎలా బ్రతుకాలో నేర్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవరెండ్ వల్లూరి ప్రభాకర్, దూడ మహేష్, అంకరి కుమార్, ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా జనరల్ సెక్రెటరీ అంకరి కుమార్, మంథని ప్రసాద్, అందే రమేష్, దాసరి సదానందం, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, ఈర్ల సదానందం, రామగిరి కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# రైతులందరూ సంఘం అభివృద్ధికి సహకరించాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సన్నాహాలు...**
**రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తాం...**
**సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు...**



కోనరావుపేట మార్చి 31 (ప్రజాజ్యోతి): రైతులందరూ సహకరించినప్పుడే సహకార సంఘాలు అభివృద్ధి చెందుతాయని కొలనూరు సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు అన్నారు. మండలంలోని కొలనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణంలో ఆదివారం చైర్మన్ రామ్మోహన్ రావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సీఈఓ రాజేశం సభలో ఆదాయ వ్యయాలను చదివి వినిపించారు.ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ రబీ సీజన్ లో పండిన వరి ధాన్యాన్ని సేకరించేందుకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. రైతులందరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని తెలిపారు. కొలనూరు సింగిల్ విండో పరిధిలో ఉన్న రైతులకు ఇప్పటివరకు 6 కోట్ల 70 లక్షల పంట రుణాలను అందించామని,క్రాప్ లోన్ తీసుకున్న ప్రతి సభ్యుడు ఆరు నెలలకు ఒకసారి 7 శాతం వడ్డీ కట్టినచో తిరిగి మూడు శాతం వడ్డీని సహకార సంఘాలు సభ్యుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. కొలనూరు సింగిల్ విండో కార్యాలయం చుట్టూ ప్రహరీ గోడను నిర్మించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కాశవేణి మహేష్, డైరెక్టర్లు, ఎంపీటీసీ ఇస్తారి ప్రవీణ్ కుమార్, సహకార సంఘం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే పంటలకు సాగునీరందించాలి

**జెడ్పీ చైర్మన్ దావా వసంత**



కథలాపూర్, మార్చి 31(ప్రజాజ్యోతి): తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం పంటలకు సాగునీరందించాలి దేశానికి అన్నం పెట్టే రైతు ఏడ్చిన రాజ్యం ఎక్కడ ముందు పడలేదని జెడ్పీ చైర్మన్ దావా వసంత అన్నారు. ఆదివారం మండలంలోని భూషణ్రావుపేటలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన నిర్లక్ష్యం వల్లనే వ్యవసాయం సంక్షోభంలోకి వెళ్ళిందన్నారు. ఎండిపోయిన పంట పొలాలను ఏ ఒక్క మంత్రి, ఎమ్మెల్యే వెళ్లి పరిశీలించాలన్న సోయి కూడా లేదన్నారు. ప్రకృతి తెచ్చిన కరువు కంటే కూడా పాలకుల నిర్లక్ష్యం, అవగాహనరాహిత్యం వల్లనే ఎక్కడికి అక్కడ పంటలు ఎండిపోయాయన్నారు. నేడు ఏ గ్రామానికి వెళ్లిన ఎండిపోయిన పంట పొలాలు, చెరువులు, కుంటలు కనిపిస్తున్నాయని కేసీఆర్ మీద కోపంతో రైతులకు శిక్ష వేశారని ఆరోపించారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం క్వింటాలుకు 500 బోనస్ ఇచ్చి వారి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రైతులను రారాజు చేసిన ఘనత కేసీఆర్ గారిదేనని అన్నారు. జెడ్పిటిసి నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్స్ నాగేశ్వర్ రావు, చెల్లపెల్లి అంజయ్య, వైస్ చైర్మెన్స్ నాంపెల్లి లింబాద్రి, సోమా దేవేందర్, సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షులు మిట్టపెల్లి గంగారెడ్డి, ఎంపీటీసీ గంగం దేవేంద్ర గంగారెడ్డి, కో ఆప్షన్ రఫీ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వసూళ్లలో రాష్ట్రంలోనే అగ్రగామిగా రాజన్న సిరిసిల్ల జిల్లా

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**
**98.19 శాతం ఆస్తి పన్ను వసూలు**

రాజన్న సిరిసిల్ల, మార్చి31, (ప్రజాజ్యోతి): గ్రామ పంచాయతీలలో ఆస్తి పన్ను వసూళ్ల అంశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిందని, దీనికి కృషి చేసిన పంచాయతీ శాఖ అధికారులు సిబ్బంది సహకరించిన ప్రజలను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 30 ,2024 నాటికి వసూలు చేసిన ఆస్తి పన్ను వివరాల నివేదిక ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న 255 గ్రామ పంచాయతీల పరిధిలో 7 కోట్ల 5 లక్షల రూపాయల ఆస్తి పను వసూలుకు గాను 6 కోట్ల 92 లక్షల రూపాయల వసూలు చేసి 98.19 శాతం ఆస్తి పన్ను వసూలు చేయడం జరిగింది. రాష్ట్రంలోనే అత్యధిక శాతం ఆస్తిపన్ను వసూలు చేసిన జిల్లాగా రాజన్న సిరిసిల్ల జిల్లా మొదటి స్థానం లో ఉన్నదని, పెండింగ్ లో ఉన్న 13 లక్షల ఆస్తిపన్ను వసూలు చేయడానికి అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని, ఇదే స్ఫూర్తి రాబోయే సంవత్సరంలో సైతం చూపాలని , ప్రజలు సకాలంలో ఆస్తిపన్ను చెల్లించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తెలంగాణ జాతిరత్నం జువ్వాడి రత్నాకర్ రావు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



కోరుట్ల టౌన్, మార్చ్ 31 ( ప్రజాజ్యోతి )దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ఒక నియోజకవర్గానికి పరిమితమైన నాయకుడు కాదని యావత్ తెలంగాణ రాష్ట్రానికె రత్నం లాంటివాడని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ అన్నారు ఈరోజు నియోజకవర్గ కేంద్రం అయిన కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహానేత దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ఛాయాచిత్రాన్ని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావుతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జువ్వాడి రత్నాకర్ రావు విలువలతో కూడిన రాజకీయం చేశారని అన్నారు వారి సిద్ధాంతాలు నేటికీ అనుసరణీయమని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతు తమ తండ్రి దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు అనుక్షణం పేద ప్రజల సంక్షేమం కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపించారని వారి ఆశయ సాధన కోసం తాము అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ ఎం ఏ నయిం మ్యాకల నర్సయ్య ఎంబేరి సత్యనారాయణ ఇబ్రహీంపట్నం బి సి సెల్ అధ్యక్షులు బుస రాజేశ్వర్ ఇంద్రాల హరీష్ తేలు రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చెదలు సత్యనారాయణ కట్కమ్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ లో బ్రహ్మోత్సవాలలో నృత్య ప్రదర్శన లో బహుమతులు పొందిన జమ్మికుంట చిన్నారులు



జమ్మికుంట, మార్చి31( ప్రజా జ్యోతి) ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రాజేశ్వర స్వామికి సంగీత నృత్య నీరాజనం కార్యక్రమంలో జమ్మికుంట పట్టణానికి చెందిన చిన్నారులు అద్భుత కళా ప్రదర్శన చేసి పలువురని అలరించారని డాన్స్ మాస్టర్ బాదేల స్వప్న లత తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులు మ్యాకం సరాయు,రూపిని బాదేల అశ్విని, రుద్ర శ్రీ పాల్గొని అద్భుతమైన నృత్యాన్ని ప్రదర్శించి బహుమతులు గెలిపొందరని డాన్స్ మాస్టర్ బాదేల స్వప్న లత తెలిపారు.. బహుమతులు సాధించిన చిన్నారులని జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖులు చిన్నారులను ఆశీర్వదించి అభినందనలు తెలిపారు..

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 3వ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ

**2పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల టౌన్, మార్చ్ 31 ( ప్రజాజ్యోతి )కోరుట్ల పట్టణానికి చెందిన 3వ వార్డు కౌన్సిలర్ మోర్తాడు లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హమీద్ ఆధ్వర్యంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హమీద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు